పత్రికాప్రకటన కాకినాడ జనవరి 02, 2020.

వేసవి కాలంలో సంభవించే వడగాలులు నివారణకు చేపట్లవల్సిన చర్యలపై ప్రభుత్వం 2016-17 సంవత్సరంలోని నియమనిబంధనలు ఇచ్చారని వాటి అమలుపై సలహాలు, సూచనలు ఇవ్వాలని జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్.సత్తిబాబు సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. గురువారంనాడు కాకినాడ కలక్టరేట్ కోర్టు హాలులో నేషనల్ అగ్రికల్చర్ ఇనిట్యూట్ మేనేజమెంట్ హైదరాబాదు వారు ఏర్పాటు చేసిన వర్కుషాపులో డిఆర్ఓ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వడగాలులు, వరదలు, తుఫానులు సంభవించినప్పుడు విపత్తుల నిర్వహణశాఖ ఆదేశముల ప్రకారం అవసరమైన చర్యలు సంబంధిత శాఖల ద్వారా అమలు చేయడం జరుగుతుందన్నారు. హైదరాబాదు జాతీయ వ్యవసాయ ఇనిట్యూట్ మేనేజ్‌మెంట్ డైరెక్టరు డా.ఎన్.బాలసుబ్రహ్మణ్యం ఈ వర్కు షాపులో పాల్గొని మాట్లాడుతూ వేసవిలో వాతావరణంలో వేడి వలన సంభవించే వడగాలులు అధికంగా ఉండటం వలన మనుష్యులు చనిపోతున్నారని దానికి గల కారణాలు తీసుకోవల్సిన జాగ్రత్తలపై అధ్యాయనం చేయడం జరుగుతుందన్నారు. అలాగే వివిధ శాఖలు వేసవిలో అమలు చేస్తున్న చర్యలు మెరుగు పర్చడానికి తగు ఆదేశాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. గత 20సం.లలో వాతావరణంలో వచ్చే మార్పులు గమనిస్తూ వాటిని అధికమించడానికి ప్రభుత్వం ఇచ్చిన నియమ నిబంధనలు పాటించాలన్నారు. అలాగే చేపట్టవల్సిన చర్యలపై సలహాలు, సూచనలు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు వారు చేపట్టిన చర్యలపై వివరించారు. డిఎమ్ అండ్ హెచ్ఓ డా.బి.సత్యసుశీల వేసవిలో ఫిబ్రవరి నెల నుండి ఎండలో మనుష్యులు తిరగకూడదని ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నపుడు అత్యవసరమైతేనే గాని బయటకు రాకూడదని ఎండలో తిరిగేటప్పుడు గొడుగు ఉపయోగించాలని త్రాగునీరు పట్టుకొని వెళ్లాలని, ఓఆర్ఎస్ పాకెట్‌లు, కరపత్రాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అలాగే డ్వామా శాఖ ద్వారా ఏప్రిల్ నుండి త్రాగునీరు నిమిత్తం కూలితో పాటు ఐదు రూ.లు అదనంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. మజ్జిగ పంపిణీతో పాటు నీడ కల్పించుటకు టెంట్‌లు వేయడం జరుగుతుందన్నారు. అలాగే వేతనం ఏప్రిల్ నెలలో 25శాతం, మే నెలలో 30 శాతం పెంచి ఇవ్వడం జరుగుతుందన్నారు. పశుసంవర్ధకశాఖ పశువులను ఉదయం 10గంటలకు వరకు తిరిగి సాయంత్రం 4గంటల నుండి మేతకు వదలాలని ఆదేశాలిస్తామన్నారు. అదే విధంగా మత్స్య శాఖ ద్వారా మత్స్యకారులకు ఫిబ్రవరి నుండి 4 నెలలు వేట నిషేదం విధించడం జరుగుతుందన్నారు. జిల్లాపంచాయితీ శాఖ ద్వారా చలివేంద్రాలు ఏర్పాటుతో పాటు స్వచ్ఛంద సంస్థలు కూడా జిల్లాలో చలివేంద్రాల్లో త్రాగునీరు, మజ్జిగ ఏర్పాటు చేస్తారన్నారు. రెవిన్యూ, మున్సిపల్ శాఖల ద్వారా చలివేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. వేసవిలో ఆయా శాఖలు చేపట్టి అమలు చేస్తున్న చర్యలు నివేదికలను పంపించాలని డైరక్టరు బాలసుబ్రహ్మణ్యం కోరారు.

ఈ కార్యక్రమంలో సిపిఓ రత్నంబాబు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్.ఇ గాయిత్రిదేవి, జెడ్.పిసిఇఓ ఎమ్.జ్యోతి, మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టరు నరసింహరావు, పశుసంవర్ధక శాఖ జెడి వెంకటేశ్వరరావు, ఉద్యానవన శాఖ పిడి రామ్మోహన్, మత్స్యశాఖ డిడి జయరావు, సంబంధిత శాఖ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖచే జారీ)